ప్రగతికి కాణాచి..

# కందనూలు

నాగర్‌కర్నూల్ మినీ ట్యాంక్‌బండ్



- సీఎం కేసీఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు
- జిల్లా ఏర్పాటుతో మారిన ముఖచిత్రం
- సాగునీటిలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం
- ఎంజీకేఎల్ఐతో సాగులోకి బీడు భూములు
- పాలమూరు ప్రాజెక్టుతో ఇక సస్యశ్యామలమే..
- రూ.160 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు
- జిల్లాకే ఐకానిక్‌లా మినీ ట్యాంక్‌బండ్
- సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే మర్రి అడుగులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 16(నమస్తే తెలంగాణ): తెలంగాణ ఏర్పాటు నాగర్‌కర్నూల్ అభివృద్ధిలో నవ శకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రం ఏర్పడిన వెంటనే రాష్ట్ర ఉద్యమ కలలో మొదటిదైన నీళ్ల సమస్య పరిష్కారమైంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎంజీకేఎల్ఐని 2015లో ప్రారంభించారు. సింగోటం, ఎల్లూరుతోపాటు జొన్నల బొగుడ, గుడిపల్లి లిఫ్టుల ద్వారా జిల్లాలో దాదాపుగా 3లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్‌లో 8.51టీఎంసీలతో అంజనగిరి రిజర్వాయర్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించగా.., బిజినేపల్లి మండలం వట్టెంలో 16.74టీఎంసీలతో సామర్థ్యంతో వెంకటాద్రి రిజర్వాయర్ ప్రారంభానికి సిద్ధమైంది. అచ్చంపేటను సస్యశ్యామలం చేసేలా 70 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ. 2,300కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ పనులకు శంకుస్థాపన జరగడం గమనార్హం. ఇక రూ.76కోట్లతో బిజినేపల్లి మండలంలోని శాయిన్‌పల్లి వద్ద మార్కండేయ రిజర్వాయర్ నిర్మించనున్నారు. ఎంజీకేఎల్ఐ పూర్తి, నిరంతర విద్యుత్, మిషన్ కాకతీయ పథకం వల్ల సాగునీటి సమస్య తీరింది. 2014లో 4.89లక్షల ఎకరాలున్న సాగు విస్తీర్ణం ఇప్పుడు 8.89లక్షల ఎకరాలకు చేరుకొంది. పత్తి, వేరుశనగలాంటి పంటలను గణనీయంగా సాగు చేస్తూ రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇక పాలెంలో రూ. 29 కోట్లతో వ్యవసాయ డిగ్రీ కళాశాల ప్రారంభం కాగా, కొల్లాపూర్‌లో ఉద్యాన కళాశాల మంజూరైంది. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని 20 మండలాలు, 461పంచాయతీలతో కలిపి జిల్లాగా ఆవిర్భవించింది. కలెక్టర్, ఎస్పీతోపాటు 40రకాల ప్రభుత్వ విభాగాల జిల్లా కార్యాలయాలు, అధికారులు అందుబాటులోకి వచ్చారు. అలాగే 53తండాలు పంచాయతీలుగా మారాయి. రూ. 62కోట్లతో విదేశీయుల పరిపాలన భవనాలను తలపించేలా కలెక్టరేట్, రూ. 35 కోటతో పోలీసు భవన సముదాయాలు నిర్మితమయ్యాయి. జిల్లాలో వైద్యరంగులో మెడికల్ కళాశాల మంజూరు సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది. రూ.166కోట్లతో కొత్త భవనం నిర్మిస్తున్నారు. దీనివల్ల ప్రజారోగ్యానికి భరోసా లభించింది. ఆస్పత్రికి అనుబంధంగా 100పడకలతో ఉన్న ఏరియా ఆస్పత్రి జిల్లా జనరల్ దవాఖానగా మరో 220 బెడ్లతో ఆధునీకరించింది. ఇక జిల్లాలో 124 పల్లె దవాఖానలు ఎంబీబీఎస్ వైద్యుల సేవలతో అందుబాటులోకి వచ్చాయి. రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల మంజూరైంది. అలాగే డయాగ్నోస్టిక్ సెంటర్, క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రం, మెంటల్ హెల్త్ క్లీనిక్, పాలియేటివ్ కేంద్రం, 102అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.ముఖ్యంగా మాతాశిశు మరణాల నివారణ కోసం తెచ్చిన కేసీఆర్ కిట్ ద్వారా 31,538మందికి సాయం అందింది. ఇటీవల నల్లమల ప్రజల కోసం అచ్చంపేటలో 100పడకల దవాఖాన ప్రారంభమైంది. అలాగే 3వేల మందికి కేసీఆర్ న్యూట్రీషియన్ కిట్ పథకం ద్వారా సాయం అందింది. దళితబంధు పథకం ద్వారా జిల్లాలో 1700మంది దళితులు ఆర్థిక ప్రయోజనం పొందారు. రాష్ట్రంలోని తొలి నాలుగు మండలాల్లో ఒకటిగా చారకొండ మండలం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ మండలంలో 1407దళిత కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం అందింది. మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో 301మంది లబ్ధిదారులకు పథకం ఫలాలు చేరాయి. దీనివల్ల వ్యవసాయ, రవాణా, దుకాణాసముదాయాలను ప్రారంభించుకొన్న దళితులు వ్యాపారులుగా మారారు. సొంతంగా కుటుంబాలను పోషించుకుంటున్నారు. రైతుల కోసం తీసుకొచ్చిన రైతుబంధు పథకం ద్వారా 11విడతలుగా జిల్లాలోని రైతులకు రూ.3,612కోట్ల సాయం అందగా రైతుబీమా పథకం ద్వారా 5,184మంమదికి రూ.259కోట్లు ఆర్థిక సాయం అందింది. పథకాలు అమలైనప్పటి నుంచి ఇప్పటి వరకు కల్యాణలక్ష్మి ద్వారా 26,898మందికి రూ.258కోట్లు, షాదీముబారక్ ద్వారా 1,987 మంది ఆడ పిల్లలకు రూ.18కోట్ల సాయం అందింది. ఇక రైతుల కోసం ప్రతిక్లస్టర్‌కు ఒక రైతువేదిక చొప్పున జిల్లాలో 143రైతువేదికలు రూ. 31కోట్లతో నిర్మితమయ్యాయి. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే మిషన్ భగీరథతో జిల్లాలోని 726ఆవాసాలకు తాగునీరు అందుతున్నది. దీనికోసం 2024 కిలో మీటర్ల పైపులైన్ వేశారు. అలాగే 601సర్వీసు ట్యాంకులను నిర్మించి, లక్షా92వేల నల్లా కనెక్షన్లను అందించింది. ఇలా దాదాపు రూ.2వేల కోట్లతో ప్రతి వ్యక్తికి గ్రామాల్లో రోజుకు 100లీటర్లు, పట్టణాల్లో 135లీటర్ల నీరు అందుతున్నది. తెలంగాణ ఏర్పడక ముందు వ్యవసాయం నిరాదరణకు గురవడంతో గోదాముల నిర్మాణమూ చేపట్టలేదు. 2014కు ముందు జిల్లాలో కేవలం 12గోదాములు ఉండగా అందులో 10,600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములే ఉన్నాయి. రాష్ట్రం వచ్చాక సాగువిస్తీర్ణం పెరగడంతో దిగుబడులూ అంతకంతకూ రెట్టింపయ్యాయి. దీంతో రూ.63కోట్లతో 1.07లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న 26గోదాములు నిర్మితమయ్యాయి. ఇలా ప్రస్తుతం జిల్లాలో మొత్తం 38గోదాములకు చేరగా 1.17లక్షల మెట్రిక్ టన్నుల నిల్వగల గోదాములు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలోని 461గ్రామాల్లో 662పల్లె ప్రకృతి వనాలు, 70 బృహత్ వనాల ఏర్పాటయ్యాయి. తొమ్మిదేండ్లలో ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా రూ.586కోట్లతో 542కిలో మీటర్ల రోడ్లు అభివృద్ధి చేందాయి. గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా జిల్లాలో తొలి విడుతలో 19,227మందికి రూ.230కోట్లతో లబ్ధి కలిగింది. రెండో విడుతలో 19,538మందికి లబ్ధి కలగనుంది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.100కోట్లతో భూగర్భ డ్రైనేజీ, రూ.50కోట్లతో పట్టణంలో సీసీరోడ్లు, రూ.30కోట్లతో తలమానికంగా మినీ ట్యాంక్‌బండ్, బతుకమ్మ ఘాట్, బ్రిడ్జి, బుద్ధవిగ్రహం ఏర్పాటయ్యాయి. మన ఊరు – మన బడి పథకం ద్వారా జిల్లాలో రూ.76కోట్లతో 290పాఠశాలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తుండగా.. జిల్లాలో 1,06,822వ్యవసాయ బావులకు ఏకంగా రూ.747కోట్లతో కనెక్షన్లు ఇవ్వడం గమనార్హం. ఆసరా పింఛన్లు పేదల్లో ఆత్మవిశ్వాసం కలిగిస్తున్నాయి. జిల్లాలో రాష్ట్రం ఏర్పడకముందు 98,164మందికి నెలకు రూ.2.25కోట్లు మాత్రమే ఆసరా పింఛన్లు అందుతుండేది. తెలంగాణ వచ్చాక 1,12,588మందికి రూ.26.39కోట్లు ప్రతి నెలా చెల్లిస్తుండటం విశేషం. ఇలా పదేండ్లలో ఊహించని స్థాయిలో జరిగిన అభివృద్ధితో వ్యవసాయం, ఉపాధి, విద్యుత్, సంక్షేమం, మౌలిక వసతుల కల్పించుడ్డాయి. ఫలితంగా ప్రజలు బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతి ఎన్నికల్లోనూ భారీ మెజార్టీ ఇచ్చి అభివృద్ధికి పట్టం కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులైన ఎమ్మెల్యేలకు మద్దతు పలుకుతున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా 19వ తేదీన కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో జరిగే భారీ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానుండడంతో ప్రజలు ఊరూరా స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధం కాగా.. పార్టీశ్రేణులు తగిన ఏర్పాట్లు చేపడుతున్నాయి. ఇలా మరోమారు బీఆర్ఎస్‌కు జిల్లాలో పట్టం కట్టడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాల

### బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు



అభివృద్ధి కోరుకునే ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఈసారి గెలిపించి హ్యాట్రిక్ ఇచ్చేలా సిద్ధమయ్యారు. గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రజలంతా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లుగా స్పష్టంగా తెలుస్తోంది. పదేండ్లలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందింది. సాగునీటి కల్పనతో వ్యవసాయం పురోగమించింది. భూములు పంటలు పండిస్తూనే కోట్లను కుమ్మరిస్తున్నాయి. వ్యాపారాలూ పెరిగాయి. సంక్షేమ పథకాలతో పేదలూ సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఈనెల 19న సీఎం కేసీఆర్ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి లక్ష మంది తరలి వచ్చేలా సిద్ధమయ్యారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడుతారు.

**- మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్**

---

# ప్రచారానికి పదును

- పక్కా ప్రణాళికతో గులాబీ అడుగులు
- సంక్షేమ పథకాలతో గడపగడపకూ శ్రేణులు
- పల్లె, పట్నంలో నిత్యం ముప్పేట ప్రచారం
- కృష్ణమోహన్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు
- బీఆర్ఎస్‌కు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
- కాంగ్రెస్, బీజేపీకి ముచ్చెమటలు




ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల (ఫైల్)

గద్వాల, అక్టోబర్ 28: గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని మరో సారి గెలిపించుకోవడానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పక్కా ప్రణాళికతో ప్రచారానికి పదును పెట్టడంతో గులాబీశ్రేణుల్లో మరింత జోష్ నింపుతున్నది. ఇప్పటికే ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిషాకేర్‌రెడ్డి గద్వాలతోపాటు గట్టు మండలంలో ఇంటింటికీ కృష్ణన్న పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను తెలియజేస్తూ ప్రచారం కొనసాగిస్తుండగా.., ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కేటీదొడ్డి మండలంలో గ్రామాలు తిరుగుతూ కార్యకర్తల్లో జోష్ నింపుతూ వారిలో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. కృష్ణమోహన్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ప్రచారానికి పదును పెడుతున్నారు. రెండురోజులుగా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. దీంతో పాటు ఆయా గ్రామాల్లో కార్యకర్తలు స్వచ్ఛందగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తెలియజేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతుండగా.. ఇలా ముప్పేట ప్రచారం కొనసాగుతుండంతో ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ నేతలకు ముచ్చమటలు పడుతున్నాయి. ప్రచారంలో బీఆర్ఎస్ దరిదాపుల్లో కూడా ప్రతిపక్షాలు లేకపోవడంతో ఇది ప్రస్తుత ఎమ్మెల్యేకు కలిసి వస్తుంది.

### సంక్షేమ పథకాలతో గడప గడపకూ

ఓ వైపు ఎమ్మెల్యే ప్రచారం కొనసాగిస్తుండంతో ఆయన కుమారుడు, సతీమణి, కార్యకర్తలు గ్రామాల్లోని ఓటర్లను పలకరిస్తూ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. ఐదేండ్లలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ఈ ఎన్నికల్లో ఆదరిస్తే ఎటువంటి అభివృద్ధి చేస్తారో ప్రజలు, ఓటర్లకు తెలియజేస్తూ ముందుకు సాగుతున్నారు. దీనికితోడు సీఎం కేసీఆర్ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు. ప్రధానంగా వంటగ్యాస్ ధర తగ్గింపు, పింఛన్, రైతుబంధు పెంపు, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ రూ.5 లక్షల బీమా వంటి అంశాలను ప్రస్తావిస్తుండగా.. ప్రజలు కూడా అదేస్థాయిలో బీఆర్ఎస్ వైపు ఉత్సాహం చూపుతున్నారు. ఇలా ప్రచారం జోరుగా సాగుతుండంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది.



బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామంటూ ఏకగ్రీవ తీర్మాణాన్ని బండ్లజ్యోతికి అందిస్తున్న సిద్దోనిపల్లి వాసులు

### సిద్దోనిపల్లి ఓట్లన్నీ కృష్ణమోహన్‌రెడ్డికే..

బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా మల్లాపురం తండా పంచాయతీ పరిధిలోని సిద్దోనిపల్లితండా ప్రజలు ఓట్లన్నీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికే వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తండాల్లో ఉన్న 114 ఓట్లు బీఆర్ఎస్‌కు వేస్తామని తీర్మానం చేసిన పత్రాన్ని ఎమ్మెల్యే సతీమణికి అందజేశారు.దీంతో వీరి నిర్ణయం పార్టీకి మరింత బలం చేకూరింది.సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఓటర్లు పార్టీకి అండగా నిలుస్తున్నారు.

---

### జూరాలకు తగ్గిన వరద

- ఇన్‌ఫ్లో 2,400 క్యూసెక్కులు
- అవుట్‌ఫ్లో2,941 క్యూసెక్కులు

ధరూరు, నవంబర్ 16: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం మళ్లీ తగ్గుముఖం పట్టింది. మూడురోజులుగా మందకొడిగా పెరుగుతూ ఆరువేల క్యూసెక్కుల వరకు చేరుకున్న ఇన్‌ఫ్లో గురువారం 2,400 క్యూసెక్కులకు తగ్గిపోయింది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు భీమా లిఫ్ట్-కు 650 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-2కు 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 920 క్యూసెక్కులు, కుడి కాల్వకు 731 క్యూసెక్కులు, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 300 క్యూసెక్కులు, సమాంతర కాల్వకు 550 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా మొత్తం 2,941 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 8.338 టిఎంసీలు కాగా ప్రస్తుతం 4.631 టిఎంసీల నీటిమట్టం ప్రాజెక్ట్‌లో నిల్వ ఉన్నది.